జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం



శుక్రవారం | 17 | జులై | 2026 ◆ పేజీలు : 5


# తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



5 లో ...



# సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





- సీతారామ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి
- భూసేకరణకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసి చెల్లింపులు చేస్తాం
- యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

**సత్తుపల్లి, జూలై 16(ప్రజాజ్యోతి)** సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు గురువారం సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామాన్ని సందర్శించి సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న యాతాలకుంట

మిగతా 2 లో...

# భూ రీ-సర్వేలో క్షేత్రస్థాయిలో సంపూర్ణ పారదర్శకత పాటించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సత్తుపల్లి భూ రీ-సర్వే పై సర్వేయర్లు, రెవెన్యూ అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సత్తుపల్లి జూలై16 (ప్రజాజ్యోతి)** భూ భారతి చట్టం సమర్ధవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మండల సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందికి భూ రీ-సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,భూ రీ-సర్వే ఉద్దేశం భూమిని విభజించడం కాదని, ఆ భూమిపై ప్రస్తుతం ఎవరు సాగు చేస్తున్నారు

మిగతా 2 లో...

# ఎన్ ఎస్ పీకి పూర్తిస్థాయిలో సీతారామ జలాలు ఇవ్వాలి : సండ్ర

**కల్లూరు, జూలై 16 : ప్రజా జ్యోతి** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కల్లూరు మండలంలోని ఎన్ ఎస్ పీ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం కల్లూరు లోని డి ఎన్ పీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో సండ్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాగునీటి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అవసరమైతే రైతులతో కలిసి



ఎంఎస్ పీ ఎస్ ఈ కార్యాలయం ఎదుట ధర్నాకు కూడా సిద్ధమని హెచ్చరించారు. అదేవిధంగా ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో పార్టీ నాయకులు

మిగతా 2 లో...

# ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**పాలేరు ఆర్.సీ జూలై16 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు మరియు వర్షాల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ కాలవ్యవధిలో పండే తక్కువ నీటితో



సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన పెసర, కంది , జొన్న, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా

మిగతా 2 లో...

## ఎన్ ఎస్ పీకి పూర్తిస్థాయిలో సీతారామ జలాలు ఇవ్వాలి



(మొదటి పేజీ తరువాయి...)

కార్యకర్తలు చురుకుగా పాల్గొని ఫారాల సేకరణ సమర్పణలో సహకరించాలని కోరారు. ఫారాలు సమర్పించే గడువును ప్రభుత్వం పొడిగించిన నేపథ్యంలో ప్రతి అర్హుడి దరఖాస్తు పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు పోట్రు శ్రీనివాసరావు, జినుగు శ్రీనివాసరావు, వేము కృష్ణ, చిన్ని కృష్ణయ్య, మండల కౌన్సిలర్లు పెదకంటి రామకృష్ణ, మహమ్మద్ ఇస్మాయిల్, చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు, తాళ్లూరు సొసైటీ చైర్మన్ అంజయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు కట్ట అజయ్ కుమార్, కాటంనేని వెంకటేశ్వరరావు, దేవరపల్లి నాగ మల్లేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా, వ్యవసాయ భూముల్లో ఫార్మ్‌పాండ్లు (వ్యవసాయ నీటి కుంటలు) నిర్మించుకోవడం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. భూగర్భ జలాల పెరుగుదలకు, నీటి సంరక్షణకు, పంటల స్థిర దిగుబడులకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ రైతులు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేలో క్షేత్రస్థాయిలో సంపూర్ణ పారదర్శకత పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

వారి పేరుపై ఎంత భూమి నమోదై ఉంది, వారికి పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా అనే అంశాలను మాత్రమే నిర్ధారించడమే రీ–సర్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణం సరిపోతున్నాయా లేదా అన్న విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, అసాధారణంగా ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణం నమోదైతే, దాని కారణాలను పూర్తిగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.ప్రతి భూ రీ–సర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని అన్నారు. సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఇప్పటికే భూ రీ–సర్వే విజయవంతంగా నిర్వహించామని, ఆధునిక సర్వే పరికరాలతో గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. అక్కడ ప్రజలు రీ–సర్వేపై సంతృప్తి వ్యక్తం చేశారని, కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదని కలెక్టర్ గుర్తు చేశారు.

ఈ సమావేశంలో ఏడీ సర్వేయర్ రాజేందర్, సత్తుపల్లి మండల తహసీల్దార్ సత్యనారాయణ, సర్వేయర్లు, గ్రామ పాలనాధికారులు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం..





(మొదటి పేజీ తరువాయి...)



టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం అధికారులతో సీతారామ ప్రాజెక్టు సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, పనుల పురోగతి, భూసేకరణ, నిధుల విడుదల, నిర్మాణ వేగం, పెండింగ్ అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీటిపారుదల ప్రాజెక్టుల అంచనాలను భారీగా పెంచి ప్రజాధనాన్ని లూటీ చేశారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించేందుకు ఇందిరమ్మ సాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టులు రూపొందించారని, కేవలం రూ.1,500 కోట్లతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి సీతారామ ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విషయాన్ని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, దాదాపు రూ.8,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా అదనపు ఆయకట్టు తీసుకురాలేదని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టులో గతంలో కొన్ని పొరపాట్లు జరిగినప్పటికీ ప్రస్తుతం రైతులకు ప్రయోజనం చేకూరేలా దానిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 100 కోట్లతో కొత్తగా రాజీవ్ లింక్ కెనాల్‌ను మంజూరు చేసి రికార్డు సమయంలో పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేశామని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కు సాగునీరు తరలించేందుకు జూలూరుపాడు టన్నెల్ పనులను మంజూరు చేశామని, మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ పనులను కూడా చేపట్టామని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.1,000 కోట్ల బిల్లులు విడుదల చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకే హైదరాబాద్‌లో మాత్రమే సమీక్షలు నిర్వహించకుండా నేరుగా ప్రాజెక్టుల వద్దకే వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఇక్కడే సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు భూసేకరణ కోసం వెంటనే రూ.135 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించామని, అవసరమైన బిల్లులు సిద్ధం చేసి టోకెన్లు వెంటనే పంపాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పనులను వేగంగా పూర్తి చేస్తున్న నిర్మాణ సంస్థలను ప్రోత్సహించేలా ఎప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నామని తెలిపారు.నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు ఇతర నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ నిధుల వివరాలను ప్రత్యేక నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ పూర్తి చేయాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి చెల్లింపులు చేస్తుందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని,నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి ప్రభుత్వ విధానం ప్రకారం వేగంగా చెల్లింపులు చేయాలని నిర్ణయించామని, జిల్లా కలెక్టర్లు, అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. టీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల శాఖను సర్వనాశనం చేశారని, ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి గత పాలకుల హయాంలో నిర్వీర్యమైన ప్రాజెక్టుల నుంచి నీళ్లు ఇవ్వడం లేదని అనవసరంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సీతమ్మ సాగర్, సీతారామ ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణ నిధులను విడుదల చేయడంతో పాటు ఇప్పటికే చేసిన పనులకు 50 శాతం బిల్లులు చెల్లించాలని డిప్యూటీ సీఎంను కోరారు.సీతమ్మసాగర్ ప్రాజెక్టుపై గత ప్రభుత్వ హయాంలో నమోదైన ఎన్‌జీటీ కేసును పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, నేడు సుప్రీంకోర్టులో సానుకూల తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 67 టీఎంసీల నీటి కేటాయింపులు, టీఏసీ క్లియరెన్స్ తమ ప్రభుత్వమే సాధించిందని తెలిపారు. చట్టపరమైన సమస్యలను పరిష్కరించి సీతమ్మసాగర్ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టులపై రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ 2004లో ప్రారంభించిన దేవాదుల, సీతారామ, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానిని కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. సీతారామ, సీతమ్మసాగర్‌తో పాటు గోదావరిపై పెండింగ్‌లో ఉన్న దేవాదుల ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిస్తామని తెలిపారు.జూలై నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వంతో తుమ్మిడి హట్టి ప్రాజెక్టుపై చర్చలు జరిపి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.నీటిపారుదల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ బ్యారేజీలు గత ప్రభుత్వ హయాంలోనే కుంగిపోయాయని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు వాటిలో నీటిని నిల్వ చేయకుండా అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మూడు బ్యారేజీలకు ఒకే విధమైన ఫౌండేషన్ ఉన్నందున నీటిని నిల్వ చేయకుండా పరీక్షలు నిర్వహించి, టెస్ట్ రిపేర్ ఫలితాల ఆధారంగా మరమ్మతులు చేపడుతున్నామని, భారత సైన్యానికి చెందిన అధికారి, నిపుణుల పర్యవేక్షణలో ఈ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులపై కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి కాలేదని, డిండి ప్రాజెక్టు పనులు సగంలోనే నిలిచిపోయాయని, సీతారామ ప్రాజెక్టుపై రూ.8,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా ఆయకట్టు రాలేదన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఎటువంటి బేషజాలకు పోకుండా గత పాలకులు నిలిపివేసిన సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తోందన్నారు. ప్రస్తుతం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టు, వైరా–లంకసాగర్ ప్రాజెక్టు, మైనర్ ఇరిగేషన్ పరిధిలో సాధ్యమైనంత మేరకు ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా కరువు కాలంలో కూడా 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నామని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా నిలిపివేయలేదని స్పష్టం చేసిన మంత్రి, గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను డిజైన్ మార్పుల పేరుతో తాత్సారం చేయకుండా వేగంగా పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, ఇరిగేషన్ సిఈ లు శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, డిపిఓ రాంబాబు, సీపీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ కు మూడేళ్ళ ఆరు నెలల జైలు శిక్ష, 30 వేలు జరిమానా

- ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి నగరంలోని జూబ్లీపురా ప్రాంతంలో నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్న పెనుగొండ లక్ష్మికాంతం అనే ఓ మహిళ మెడలో ఉన్న బంగారం చైన్ తెంపుకుని పారిపోయిన ఎడరబోయిన సుమన్, (39 సం) కు మూడేళ్ళ ఆరు నెలల జైలు శిక్ష, 30 వేల జరిమానా విధిస్తూ ఖమ్మం 3వ అదనపు జె ఎఫ్ సి ఎం కోర్టు న్యాయమూర్తి శ్రీ అరవ ప్రవీణ్ గారు తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2026 మే 4 న రాత్రి సమయంలో ఖమ్మం నగరంలోని వ్యాపారం పనులు ముగించుకొని గాంధీచౌక్ నుండి జూబ్లీపురాలోని ఇంటికి ఒంటరిగా వెళ్తున్న పెనుగొండ లక్ష్మికాంతం (51సం) అనే ఓ మహిళ మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారం చైన్ ను గుర్తు తెలియని నిందితుడు తెంపుకుని పారిపోయియాడని బాధితిరాలు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని న్యాయంస్థానంలో సమర్పించగా..వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

**నిందితుడు...** ఎడరబోయిన సుమన్ 39ఏళ్లు, ఆటో డ్రైవర్.ప్రస్తుత నివాసం లేబర్ కాలనీ, చింతల్, వరంగల్; **స్వస్థలం:** పాండురంగపురం, ఖమ్మం.

**శిక్ష వివరాలు ...**3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష. నిందితుడు రూ. 30, 000 జరిమానా కూడా చెల్లించాలి. జరిమానా చెల్లించని పక్షంలో, నిందితుడు అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలి.ప్రాసిక్యూషన్ కు సహకరించిన రెండు నెలలలో నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారి ఇన్స్పెక్టర్ జె. మోహన్ బాబు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. గాయత్రి, కోర్టు కానిస్టేబుల్ వి. రామకృష్ణ,కోర్టు అనుసంధాన అధికారులు ఎస్సై కె. శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ డి. నాగేశ్వరరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ఎమ్మెల్యే, ఎస్సై చొరవతో కబ్రస్థాన్ భూ వివాదానికి పరిష్కారం



**కారేపల్లి, జూలై 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనివిశ్వనాధపల్లి గ్రామపంచాయతీ శివారు లింగం బంజార గ్రామంలో ముస్లిం మతస్తుల కబ్రస్థాన్ స్థలానికి సంబంధించిన భూ వివాదం గత 10 సంవత్సరాలుగా కొనసాగుతోంది. భూ పట్టేదారులు, ముస్లిం మత పెద్దల మధ్య వివాదం కారణంగా పలుమార్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నప్పటికీ సమస్యకు శాశ్వ త పరిష్కారం లభించలేదు. ఈ సమస్యను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి కారేపల్లి ఎస్ఐకి ఇరువర్గాలను పిలిపించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. కారేపల్లి ఎస్సై బైరూ గోపి ఇరు వర్గాల పెద్దలను గురువారం ఒకే వేదికపై కూర్చోబెట్టి సామరస్యపూర్వకంగా చర్చలు జరిపించారు. ఇరు వర్గాల అంగీకారంతో కబ్రస్థాన్ స్థలానికి బౌండరీలు ఏర్పాటు చేసి, ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న జఠిలమైన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు.సమస్యను శాంతియుతంగా పరిష్కరించి గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పినందుకు భూ పట్టేదారులు, ముస్లిం మత పెద్దలు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు, కారేపల్లి ఎస్సై బైరూ గోపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# లచ్చగూడెం గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలన

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్



**చింతకాని జులై 16ప్రజాజ్యోతి :**మండలంలోని లచ్చగూడెం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు తో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఒలు) నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను ఆయన పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా గోపి యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఉన్న ఓటర్లు తమ వివరాలను ఒకసారి తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,బూత్ లెవల్ ఏజెంట్లు(బిఎల్ ఎ లు )గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే భూహద్దులను పరిశీలించిన అధికారులు

- ఎమ్మెల్యే సహకారంతో భూ నిర్వాసితులకు న్యాయం. సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్.



**కారేపల్లి, జూలై 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని డోర్నకల్ నుంచి భద్రాచలం రైల్వే డబల్ లైన్ నిర్వాసితుల భూములను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం (రైల్వే భూసేకరణ) తో పాటు మండల రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు గురువారం జాయింట్ ఎంక్వయిరీ కి వచ్చి హద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ 67వ సర్వేనెంబర్ పై విచారణ చేసి, పై అధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ , సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లి, భూనిర్వాసితులైన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ ఐ జగదీష్,జిపిఓ శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ ఆర్.శ్రీనివాసరావు, డిఆర్ఓ ఏ . రవికుమార్,ఎఫ్ బి ఓ రమేష్, రైల్వే డిఈ గంటా శ్రీనివాసరావు , జేఈ శ్రీకాంత్ రెడ్డి, ఒడ్డుగూడెం, చర్లపల్లి, గాదెపాడు భూ నిర్వాసితులు, పలువురు రైతులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు

- ఇన్స్పెక్టర్ మోహన్ బాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు విద్యార్థులు,యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ దుకాణాలలో గంజాయిని చాక్లెట్లు, సిగరెట్, పౌడర్ రూపంలో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ మోహన్ బాబు ఆధ్వర్యంలో ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాడుబడ్డ బంగ్లాలు,నిర్మానుష ప్రాంతాలు,పార్కులు,కిరాణా దుకాణాలు, పాన్‌డబ్బాలలో తనిఖీలు ముమ్మరం చేశారు. గంజాయి హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టిసారించి, పాన్‌షాపులు, కిరాణా దుకాణాలు ముసుగులో జరుగుతున్న అక్రమ అమ్మకాలను పోలీసులు పసిగట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

# జగన్నాధపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**చింతకాని జులై 16ప్రజాజ్యోతి :**ప్రజల ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను చింతకాని మండలం జగన్నాధపురం గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న గురువారం లబ్ధిదారులకు అందజేశారు.చెక్కుల అందుకున్న వారి వివరాలు అలవాల నాగేశ్వరరావుకు రూ. 17,500, గోగుల శ్రీనుకు రూ.22,500, యారమల సత్యవతికి రూ. 10,000, యారమల స్వాతికి రూ.52,500, షేక్ రంజానాకు రూ. 16,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుని సిఫారసు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్లూరి స్వప్న మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,తాళ్లూరి రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రాల వెంకటేశ్వర్లు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యరమాల ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు తన్నీరు పుల్లారావు, వార్డు సభ్యులు చిర్ర కృష్ణ,కాంగ్రెస్ నాయకులు సింగ్ కిషోర్,కాశీమల శ్రీను,గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదా,యారమల రాము, ఇతరులు పాల్గొన్నారు.



# ఆటో వెంకటేశ్వరావు కుటుంబానికి 5వేలరూపాయలు సహాయం

- దాతృత్వం కనపరిచిన ఆటో యూనియన్

**వెంసూరు. జూలై 16ప్రజాజ్యోతి** మండల పరిధిలోని రాయుడుపాలెం గ్రామ పంచాయతీలోని ఇటీవల వంగూరి వెంకటేశ్వరావు. ( వెంకటేష్) ప్రమాదవశాత్తు ఇటీవల మరణించాడు. ఆటో యూనియన్ సభ్యులు. వెంకటేశ్వరావు భార్య విజయ కుమారికి యూనియన్ తరపున 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకటేశ్వరరావుది పూట గడవని పరిస్థితిని అర్థం చేసుకున్న యూనియన్ నాయకులు వెంకటేస్వరరావు కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయం తీసుకోవటం పట్ల పలువురు హర్షం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్టీ అంజిబాబు, సాధు.సుధాకర్, పుల్లయ్య మల్లెల రామారావు, జయం వెంకటేశ్వరావు రియాజ్ చిట్టిబాబు రామారావు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం

- తిరుమలాపురంలో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు



**చింతకాని జులై 16ప్రజాజ్యోతి :**మండలం తిరుమలాపురం గ్రామంలో ఖమ్మం ఎఫ్ టీసీ వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి అబ్బూరి శరత్ బాబు రైతులతో సమావేశమై ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితుల కారణంగా ఈ వానాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి, మిర్చి పంటలకు బదులుగా తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పెసలు, మినుములు, కందులు, జొన్నలు తదితర చిరుధాన్యాల సాగుపై దృష్టిసారించాలని కోరారు.జూలై నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో భూగర్భ జలమట్టం తగ్గే అవకాశం ఉందని, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ప్రతి రైతు తన పొలంలో ఫార్మ్ పాండ్ (పంట కుంట) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వీబీజీ –రామ్ జి పథకం ద్వారా పంట కుంటల నిర్మాణానికి 100 శాతం రాయితీ అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారి బి. కార్తీక్, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బచ్చు భద్రమ్మ దశ దిన కార్యక్రమనికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



**చింతకాని జులై 16ప్రజాజ్యోతి :**చింతకాని గ్రామంలో గతవారం అనారోగ్య కారణముల వలన మరణించిన బచ్చు భద్రమ్మ ఆత్మకు శాంతి చేకూరే విధముగా వారి ఫోటోకి పూలు చల్లి ఆత్మ శాంతికి చేకోరే విధముగ వారి కుటుంబ సభ్యులతో పాటు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్, మజీద్,చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, బండి తిరపయ్య,బండి శ్రీనివాసరావు,బండి పూర్ణచంద్రరావు, కొడవకంటి రాంబాబు,సూత్రపు రాంబాబు పెద్ద గౌండ్ల వెంకటనారాయణ ఎస్కే దస్తగిరి కోడవ కంటికంటి సైదులు పలువురు పెద్దలు పాల్గొనడం జరిగింది.

## బాధితులను పరామర్శించిన లింగాల



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండలం పరిధిలోని మీనవోలు గ్రామంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గురువారం పర్యటించారు ఈ సందర్భంగా ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ ని ఐదో వార్డు నెంబర్ కుర్రా వెంకట్రామయ్యనీ మరియు సిపిఎం నాయకులు షేక్ మియాలను పరామర్శించి వారి యొక్క యోగక్షేమాలను తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు ఎర్రుపాలెం మం డల మాజీ జెడ్పిటిసి కవిత మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ టిఆర్ఎస్ నాయకులు బుర్ర నరసింహారావు తిరుపతి రావు మల్లికార్జున్ రెడ్డి లోకేష్ గ్రామ అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు రామకృష్ణ వార్డు నెంబర్స్ అశోకు అఖిల్ మోదిన్ తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ పోర్టల్ పై అవగాహన కార్యక్రమం



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ పోర్టల్ లో ఎలా నమోదు చేసుకోవాలి, పోర్టల్ ద్వారా లభించే వివిధ అవకాశాలు, యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్ మెంట్) కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఖమ్మం జిల్లా మై భారత్ పోర్టల్ యూత్ ఇన్ చార్జి ఎం. రాంబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎం. రాంబాబు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, నాయకత్వ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కోర్సులు, ఉపాధి మరియు స్వయం ఉపాధికి సంబంధించిన అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. విద్యార్థులు పోర్టల్ లో నమోదు చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, టీమ్ వర్క్ వంటి అంశాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. అరుణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు జీవిత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువత కోసం అందిస్తున్న మై భారత్ వంటి వేదికలను వినియోగించుకోవడం ద్వారా తమ ప్రతిభను చాటుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి. సుజాత మాట్లాడుతూ, విద్యార్థులు సామాజిక సేవతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. మై భారత్ పోర్టల్ ద్వారా లభించే అవకాశాలను వినియోగించుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి. సుజాత, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. అరుణ, తెలుగు అధ్యాపకురాలు డా. ఎస్. ఇందిర, ఇంగ్లీష్ అధ్యాపకులు పి. శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడబ్ల్యూ వర్కర్ కుటుంబానికి అండగా గ్రామపంచాయతీ

- బలగాని కృష్ణ భార్యకు రూ.9,500 వేతన చెక్కు అందజేత
- అందజేసిన సర్పంచ్ భూక్య భద్రునాయక్, ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ



**బోనకల్, జూలై 16 (ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీలో ఎంపీడబ్ల్యూ వర్కర్ గా విధులు నిర్వహించిన బలగాని కృష్ణ ఇటీవల మరణించడంతో, ఆయనకు రావాల్సిన నెలసరి వేతనాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ భూక్య భద్రునాయక్, ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ కలిసి బలగాని కృష్ణ భార్య బలగాని లక్ష్మి కి రూ.9,500 రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి సేవలందించిన బలగాని కృష్ణ సేవలను స్మరించుకున్నారు. ఆయన కుటుంబానికి గ్రామపంచాయతీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏసు పోగు హేమూన్, ఎర్రగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రహదారి పచ్చని తోరణాలు గా ఉండాలి

- అవెన్యూ ప్లాంటేషన్ పట్ల నిర్లక్ష్యం ను సహించం

**నేలకొండపల్లి, జూలై 16ప్రజా జ్యోతి :** ప్రతీ రహదారి పచ్చని తోరణాలు గా ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య ఆదేశించారు. మండలం లోని చెన్నారం లో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల కు రక్షణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ పంచాయతీలలో రహదారులకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్క ను సంరక్షించేందుకు కంచె ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పచ్చటి చెట్ల తో పచ్చని తివాచీల స్వాగతం పలుకుతున్నట్లుగా ప్రతీ గ్రామంలో ఉండేలా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా



నర్సరీలలో మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథక క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కుంటలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూలై 16 ప్రజా జ్యోతి :** పంట కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి –మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండలం లోని రామచంద్రాపురం, ఆచార్లగూడెం గ్రామాలలో గురువారం రైతులకు అవగాహాన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...నూరు శాతం సబ్సిడీ పై పంట కుంటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుంటల వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కావునా రైతులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా భూగర్భజలాల నీటి శాతం తక్కువగా ఉన్నందున్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన పెసర, కంది, మినుములు, నువ్వులు, కొర్రలు, జొన్నలు వంటి పంటల పై రైతులు దృష్టిసారించాలన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల ను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణాధికారులు యం.శివ, దుర్గాభవాని, రైతు ప్రతినిధులు గరిడేపల్లి రామారావు, మాగం సైదులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన నీటి మట్టాలు తప్పనిసరిగా నిర్వహించాలి
- అమృత్ పథకం తాగు నీటి పనులను గడువు లోగా పూర్తి చేయాలి
- వీబీజీఆర్ఏఎంజీ పథకంలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి
- సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి
- సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి
- త్రాగునీరు, సీజనల్ వ్యాధులు, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ★రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గురువారం త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి త్రాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన నీటి మట్టాలను తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం కింద చేపట్టిన తాగు నీటి సరఫరా పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీబీజీఆర్ ఏఎంజీ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రతి గ్రామంలో పడే ప్రతి నీటి బొట్టును సంరక్షించేలా,ఇంకుడు గుంతలు,ఇతర నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కాలానుగుణ వ్యాధుల నివారణకు స్థానిక సంస్థలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రతి శుక్రవారం అన్ని గ్రామాలు, పట్టణాల్లో డ్రైడే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని,ప్రజల్లో నీటిని నిల్వ ఉంచవద్దు అనే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.విద్యాశాఖకు సంబంధించి విద్యార్థులకు అందించాల్సిన యూనిఫాంలలో ఒక జతను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా పంపిణీ చేసేలా జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# మహిళల అక్రమ రవాణా నివారణకు అందరు కృషి చేయాలి

- ఎ.పీ.మ్. రాయల శ్రీనివాసరావు
- ప్రజ్వల జిల్లా సమన్వయ కర్త . సురేష్ కుమార్





**పాలేరు ఆర్.సీ జూలై16 ప్రజా జ్యోతి** ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్ కి మానవ అక్రమ రవాణా శిక్షణ ను స్థానిక మండల మహిళా సమాఖ్య కూసుమంచి మండలం నందు నిర్వహించడం జరిగింది . శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే మూడవ అతి పెద్ద నేరంగా ఉంది, సమాజం లో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్న మన విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ అందరికి అవగాహనా కల్పించాలని ముక్యంగా యుక్త వయసు బాలికలు ప్రేమ పెళ్లి, ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. జీవితం పై ఎలాంటి అవగాహనా లేక పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నారు. అక్కడ ఎన్నో బాధలు అనుభవించి, వ్యాధులబారిన పడి చివరికి చనిపోతున్నారు. కాబట్టి వారికి ఈ సమస్యలపై అవగాహనా కల్పించాలి అని అన్నారు. ఏవైన ఆపద, సమస్యలు ఉన్నట్లు గ్రహిస్తే వెంటనే సంబంధిత అధికారులను గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 100, 1098, 181, 1930 లను సంప్రదించాలి అని సూచించారు.

**సురేష్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్**

**ప్రజ్వల**

ఆడపిల్లల మహిళల రక్షణ కొరకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ స్థాపించబడింది. పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 35000 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది . ఇందులో పిల్లల మహిళల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా రిపోర్ట్ చేయడం, ఈ శిక్షణలో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, లైంగిక వ్యాపారం లో మోసపోతున్న అమ్మాయిల పరిస్థితులు ఎలా ఉన్నాయ్ లాంటి వాటిని లఘు చిత్రల ద్వారా, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్, గ్రూప్ చర్చల ద్వారా నిర్వహించడం జరిగింది. మనం అప్రమతంగా ఉండి సమాజాన్ని చైతన్యం చేస్తే అక్రమ రవానను నిరోదించ వచ్చు అని అన్నారు అదే విదంగా పాఠశాల, మహిళా సంఘము మీటింగ్ లలో గ్రామ స్థాయిలో సమాజ జాగృతి సంఘాలను విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి రిపోర్ట్ చేయడం ద్వారా అక్రమ రవాణా నివారించ వచ్చు అని అన్నారు. అక్రమ రవాణాకు లేదా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అయినప్పుడు భయపడకుండా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లో గాని లేదా 100, 1930 టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల మహిళా సంఘము కార్యదర్శి చంద్ర కళ ప్రజ్వల సిబ్బంది భూపాల్, హరీష్ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ .శ్రీను, సుధాకర్, హరి కృష్ణ , మంగమ్మ, మెహరున్నిసా బేగం మరియు కూసుమంచి మండలం లోని వి. ఓ.ఎ.లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో కాకతీయ ఓపెన్ విద్యకు శ్రీకారం

- చదువుకు వయసుతో పనిలేదు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్





**కల్లూరు, జూలై 16 : ప్రజాజ్యోతి** చదువు అనేది జీవితాన్ని తీర్చిదిద్దే ప్రధాన సాధనమని ఆర్థిక కుటుంబ పరిస్థితుల కారణంగా మధ్యలో చదువు ఆపిన వారికి ఓపెన్ విద్యా విధానం సువర్ణ అవకాశమని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. గురువారం కల్లూరు లోని డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి నుంచి పీజీ వరకు ఓపెన్ విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు వయసుతో సంబంధం లేదని ఉద్యోగం లేదా ఇతర పనులు చేసుకుంటూనే ఇంటి వద్ద నుంచే ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ విభాగం నీరజ చౌదరి మాట్లాడుతూ గతంలో వివిధ కారణాలతో చదువు కొనసాగించలేకపోయినా వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలను పెంపొందించుకోవాలని సూచించారు. డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు ప్రిన్సిపల్, మున్సిపల్ కౌన్సిలర్ బీరవల్లి మాధవ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఓపెన్ విద్య ద్వారా పదో తరగతి నుంచి పీజీ వరకు చదివే అవకాశం కల్పిస్తున్నామని ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి , కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, గుండ్ల పుల్లారావు, ప్రముఖ కాంట్రాక్టర్ సాంబశివరెడ్డి డిఎన్ఆర్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పారుపల్లి



**మధిర, ప్రజాజ్యోతి** మండల పరిధిలోని కృష్ణాపురం లోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారు 10 లక్షలు వ్యయంతో మంజూరు చేసి ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం పనులను గురువారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి విద్యకు ప్రత్యేక శ్రద్ధ చూపించి అనేక నిధులు కేటాయిస్తూ ప్రతి పేద పిల్లలు చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేపట్టిందనీ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులతో నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు త్వరలోనే అల్పాహారం పథకాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రామారావు, గ్రామ సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు ఏఎంసీ డైరెక్టర్ వేల్పులు చెంచయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అద్దంకి రవి,తన్నీరు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు, పోచేపల్లి వెంకట్రావు గోపి, మీనుగు కృష్ణ, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.